
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ ఆదివారం 16-11-2025 సంపుటి : 1 సంచిక : 72 ఎడిటర్ : కుమార్ పేజీలు : 4 వెల రు : 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar

# వ్యక్తిగత పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం








**- పరిసరాల పరిశుభ్రత గ్రామ అభివృద్ధికి దోహదం**
**- ఎమ్మెల్యే ఉగ్ర**

**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**

వ్యక్తిగత పరిశుభ్రత సంపూర్ణ ఆరోగ్యానికి దోహదమని, పరిసరాల పరిశుభ్రత గ్రామ అభివృద్ధికి సహకరిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు.ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర %-% స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కనిగిరి శాసనసభ్యులు . ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులతో మాట్లాడుతూ,మన పరిశుభ్రత మన ఆరోగ్యం అనే సందేశాన్ని స్పష్టంగా తెలియజేశారు. పరిశుభ్రత వ్యక్తిగత, కుటుంబ, సమాజ ఆరోగ్యానికి పునాది అని పేర్కొంటూ, చిన్న వయసులోనే శుభ్రత అలవాట్లు పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరిశుభ్రతపై ప్రత్యేక డెమో ఇవ్వడం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. నీటి సంరక్షణ, వ్యక్తిగత హైజీన్ మొదలైన అంశాలను విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించి వివరించారు.అంతేకాక, ప్రతి ఒక్కరు పరిసర ప్రాంతాలు , పాఠశాలలు, శుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ముఖ్యమని ఎమ్మెల్యే అన్నారు.భవిష్యత్తు పౌరులైన విద్యార్థులు పరిశుభ్రతపై సృజనాత్మక భావన కలిగి, శుభ్రత రక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కనుసనల్లోనే తైపురం గ్రావెల్ అక్రమ తవ్వకాలు!??





**- మీడియా కథనాల పై నోరు మెదపని తహసీల్దార్ ..!**
**- తైపురంలో రెచ్చిపోతున్న గ్రావెల్ మాఫియాకు అధికారుల అభయ హస్తం..!!**
**- ప్రైవేట్ లేఔట్లకు తరలిపోతున్న గ్రావెల్ తవ్వకాలపై నోరు మెదపని తహసీల్దార్..!!**
**- మామూళ్ళ మత్తులో రెవిన్యూ, మైనింగ్ అధికారులు..!!**
**- వివరణ కోరిన విలేకరులకు అక్రమ గ్రావెల్ వ్యాపారి ఫోన్ నెంబర్ ఇచ్చిన వైనం..!**

**బుచ్చయ్యపేట, ప్రజలకు చేరువ ప్రతినిధి**

మండలంలోని తైపురం గ్రామ పంచాయతీ రెవెన్యూలో అడ్డు అదుపు లేకుండా గ్రావెల్ అక్రమ తవ్వకాలు మండల తహసీల్దార్ కనుసన్నల్లోనే జరుగుతున్నాయని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అక్రమ తవ్వకాలపై అడిగేవారు లేకపోవడంతో విచ్చలవిడిగా ప్రైవేట్ లేఔట్లకు గ్రావెల్ తరలిస్తు వ్యాపారస్తులు రెచ్చిపోతున్నారు. రెవెన్యూ అధికారులు గానీ, విజిలెన్స్ అధికారులు కానీ ఇటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానికంగా గ్రావెల్ మాఫియాకు రాజకీయ అండదండలు పుష్కలంగా ఉండటంతో వారు చెలరేగిపోతున్నారని ఈ వ్యవహారం మొత్తం కూటమి ఎమ్మెల్యే ప్రధాన అనుచరుల కనుసన్ననల్లోనే జరుగుతుందని స్థానికులుమాట్లాడుకుంటున్నారు.

### *గ్రావెల్ తవ్వకాలపై తహసీల్దారి తీరు వేరే....!*

గ్రావెల్అక్రమ తవ్వకాలు పై ఎలక్ట్రానిక్ మీడియా తోపాటు పలు ప్రధాన పత్రికల్లో వరుస కథనాలు వెలువడినా సరే స్థానిక తహసీల్దార్ లక్ష్మి అక్రమ గ్రావెల్ వ్యాపారులపై స్పందించి చర్యలు తీసుకోకుండా అక్రమ గ్రావెల్ మాఫియా కు కొమ్ము కాస్తూ చోద్యం చూస్తున్నారని స్థానిక ప్రజలు,ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూములు,ఆస్తులను పరిరక్షించి కాపాడవలసిన తహసీల్దార్,రెవిన్యూ అధికారులు మామూళ్ళ మత్తులో చోద్యం చూస్తూ "“కంచె చేను మేసినట్లు”“వ్యవహారిస్తుంటే అక్రమార్కులు కు అడ్డకట్ట వేసేది ఎవరని ప్రశ్నిస్తున్నారు. నా భూమిలో మట్టి తీసి నన్నే బెదిరిస్తున్నారంటూ రాజాం గ్రామానికి చెందిన అల్లవరపు రత్న ప్రసాద్ తహసీల్దార్, రెవిన్యూ, మైనింగ్ అధికారుల చేతగాని తనానికి తాము నష్టపోతున్నామని వాపోయారు. గతంలో ప్రభుత్వం ద్వారా మంజూరైన తైపురం రెవిన్యూ లో సర్వేనెంబర్ 243/2 లో గల డి - ఫారం భూమిలో తన అనుమతి లేకుండా నీలకంఠపురం గ్రామానికి చెందిన వ్యక్తి లేఅవుట్ నిర్మాణం కొరకు విచ్చలవిడిగా గ్రావెల్ తరలించకపోతున్నారని ఏమని అడిగితే మాకు ఎమ్మెల్యే చెప్పారు, మైనింగ్ వాళ్ళు చెప్పారు అని చెబుతు బెదిరింపులకు దిగుతున్నారని రాజాం కి చెందిన అప్పనపల్లి శీను కి చెందిన జెసిబి లు ద్వారా ట్రాక్టర్ల సహకారంతో గ్రావెల్ అక్రమంగా తరలించకపోతున్నారని తనకు స్థానికంగా బలం లేదని కారణంతో ఇంత దౌర్జన్యంగా గ్రావెల్ తరలించకపోతున్నారని ఈ వ్యవహారం స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని ఇప్పటికైనా రాత్రి, పగలు తేడా లేకుండా అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ మాఫియా ను అరికట్టి చర్యలు తీసుకోవాలని లేని పక్షం లో పి జి ఆర్ ఎస్ లో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.



### తాసిల్దార్ తీరుతో కంగు తిన్న పత్రికా విలేకరులు...!

గ్రావెల్ అక్రమ రవాణా జరుగుతుందని దీనిపై మీడియా ఛానల్లో, ప్రధాన పత్రికలలో వచ్చిన శీర్షికలపై వివరణ కోరుతూ స్థానిక మీడియా ప్రతినిధులు మండల తాసిల్దార్ ను వివరణ కోరగా... గ్రావెల్ అక్రమ రవాణా చేపడుతున్న వ్యక్తి ఫోన్ నెంబర్ ఒక చిత్తు కాగితంపై రాసి వాళ్లతో మాట్లాడుకోమని చెప్పడంతో పత్రిక ప్రతినిధులు విస్తుపోయారు. మండల రెవెన్యూ కార్యాలయంలో అవినీతి ఏ స్థాయిలో జరుగుతుందో ఇంతకంటే ప్రత్యక్ష ఉదాహరణ ఏముంటుందని.అక్రమ గ్రావెల్ వ్యాపారస్తులను రెవెన్యూ కార్యాలయానికి రప్పించి మీడియా ప్రతినిధులపై ఉసిగొలిపిన తహసీల్దార్ కి తగునా అంటూ మీడియా ప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి తాసిల్దార్ పై తగు చర్యలు తీసుకోవాలని మీడియా ప్రతినిధులు కోరుతున్నారు.

# బ్రాండిక్స్: గ్రామీణ మహిళా సాధికారతకు ఒక 'ఆదర్శం'



- కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్
- ఉద్యోగినుల చిరునవ్వులే యాజమాన్యం శ్రద్ధకు నిదర్శనం: మంత్రి
- ప్రపంచస్థాయి సాంకేతికత, ఆదర్శనీయ నిర్వహణపై కేంద్ర మంత్రి ప్రశంసలు
- టారిఫ్‌ల సమస్యలపై వివరించిన దొరస్వామి
- పరిష్కారానికి కేంద్ర మంత్రి హామీ

**అనకాపల్లి ప్రజలకి చేరువ ప్రతినిధి**

బ్రాండిక్స్ ఇండియా వస్త్ర పరిశ్రమలో ప్రతీ మహిళా ఉద్యోగి ముఖంపై కనిపించిన చిరునవ్వులో వారి కుటుంబాలు, పిల్లల సంక్షేమం పట్ల యాజమాన్యం చూపిస్తున్న శ్రద్ధ, కరుణ, సమగ్ర శ్రేయస్సు కనిపిస్తున్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రశంసించారు. భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల పురోగతికి బ్రాండిక్స్ వంటి పరిశ్రమలు అధిక సంఖ్యలో ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ శనివారం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర గనులు %డ% భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ఉన్నతాధికారులతో కలిసి బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీని సందర్శించారు. ఇక్కడ వివిధ వస్త్ర పరిశ్రమలలో దుస్తుల తయారీ విధానాన్ని పరిశీలించారు. తయారైన దుస్తులు ఏఏ దేశాలకు ఎగుమతి అవుతున్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కర్మాగారంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులతో మంత్రి ప్రత్యేకంగా మాట్లాడారు. బ్రాండిక్స్ సంస్థ కల్పిస్తున్న ఉపాధి అవకాశాలు, అలాగే చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల వివరాలను వారి ద్వారా అడిగి తెలుసుకున్నారు. తక్కువ విద్యార్హతతో 20 వేల మందికి పైగా ఉపాధిఈ సందర్భంగా, బ్రాండిక్స్ భారతీయ భాగస్వామి దొరస్వామి సంస్థ కార్యకలాపాలను మంత్రికి వివరించారు. గ్రామీణ మహిళలకు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలు, వస్త్రాల తయారీ మరియు ఎగుమతి విధానాలు, ఉద్యోగులకు అందిస్తున్న సౌకర్యాలు, సేవా కార్యక్రమాలను గురించి వివరించారు. కేవలం ఏడో తరగతి వరకు చదువుకున్న గ్రామీణ ప్రాంతాలకు చెందిన సుమారు 20,000 మందికి పైగా మహిళలకు శిక్షణ ఇచ్చి, ఒకే చోట అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వాతావరణంలో ఉపాధి కల్పించినట్లు తెలిపారు. బ్రాండిక్స్ పనితీరును ప్రసంశలతో ముంచెత్తిన కేంద్ర మంత్రి బ్రాండిక్స్ ఇండియా వస్త్ర పరిశ్రమలో ప్రతీ మహిళా ఉద్యోగి మోహంలో కనిపించిన చిరునవ్వులో ..వారి కుటుంబాలు, పిల్లల పట్ల యాజమాన్యం చూపిస్తున్న శ్రద్ధ, కరుణ, సమగ్ర శ్రేయస్సు కనిపిస్తున్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రశంసించారు. ఈ పరిశ్రమల్లో ఉత్పత్తులు ప్రపంచ స్థాయి నాణ్యతా ప్రమాణాలతో ఉన్నాయని అభినందించారు. బ్రాండిక్స్ సంస్థలో ఒకే చోట 20 వేల మందికి పైగా గ్రామీణ మహిళా ఉద్యోగులు ఉపాధి పొందుతూ, తమ కుటుంబాల అభివృద్ధిలో, సమాజ ప్రగతిలో భాగస్వాములు కావడం అభినందనీయం అని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ప్రశంసించారు. తక్కువ విద్యార్హత కలిగిన నిరుపేద మహిళలకు నైపుణ్య శిక్షణ అందించి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం, వారిని ప్రపంచ స్థాయి బ్రాండ్‌లకు వస్త్రాలను ఎగుమతి చేయడంలో భాగస్వాములను చేయడం ఆదర్శనీయం అని ఆయన పేర్కొన్నారు. వేలాది మంది ఉద్యోగులకు భోజన వసతి, వందలాది కెమెరాలు, సెక్యూరిటీతో కూడిన అత్యున్నత భద్రతా వ్యవస్థను పర్యవేక్షించడం కూడా ఆదర్శనీయమని ఆయన అభినందించారు. బ్రాండిక్స్ సంస్థలో నిరంతర పర్యవేక్షణ, పరిరక్షణతో పచ్చదనాన్ని కాపాడడం, పర్యావరణ హితమైన సాంకేతికతతో పరిశ్రమలను నిర్వహించడం పట్ల ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. సంస్థలో సాంకేతికత వినియోగం, సమర్థవంతమైన నిర్వహణ వల్ల ఎటువంటి వివాదాలు లేకుండా, సంస్థ మరియు ఉద్యోగులూ సమానంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. గ్రామీణ ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరాలు, మహిళలకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం కూడా ప్రశంసనీయం అని అన్నారు. గ్రామీణ మహిళలకు ఆసరాగా, అండగా నిలిచి వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న బ్రాండిక్స్ యాజమాన్యం పనితీరు, దూరదృష్టి, సేవలు స్ఫూర్తిదాయకం అని ఆయన అభిప్రాయపడ్డారు.బ్రాండిక్స్ సంస్థకు ఆదుకునేందుకు కేంద్ర మంత్రి హామీ ట్రంప్ అదనపు టారిఫ్‌ల కారణంగా బ్రాండిక్స్ భారతీయ భాగస్వామి దొరస్వామి తమ సంస్థ ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితులను కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు విన్నవించారు. రాష్ట్రంలోనే అతి పెద్ద వస్త్ర తయారీ పరిశ్రమ అయిన బ్రాండిక్స్ ఇండియా, తమ ఎగుమతుల్లో 80 శాతం అమెరికాపైనే ఆధారపడివుండటంతో, ఈ టారిఫ్‌ల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్నట్లు దొరస్వామి తెలిపారు. వర్క్ ఆర్డర్‌లు లేకపోవడం వల్ల నష్టాలు తలెత్తుతున్నప్పటికీ, ఉద్యోగులను తొలగించకుండానే సంస్థను నిర్వహిస్తున్నామని, అయితే కొన్ని సందర్భాలలో ఉద్యోగులకు సెలవులు ఇవ్వాల్సి వస్తోందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం తరపున వివిధ అంశాల్లో బ్రాండిక్స్ ఇండియా సంస్థకు సహకారం కావాలని దొరస్వామి కేంద్ర మంత్రిని కోరారు. సంస్థ దిగుమతి చేసుకున్న ముడి పదార్థాలపై మాత్రమే సుంకం విధిస్తూ, ఎస్ఈజెడ్‌ల నుండి దేశీయ విక్రయాలను గరిష్ఠంగా 49% వరకు అనుమతించాలని ఆయన కోరారు. అలాగే, ఎస్ఈజెడ్ యూనిట్లకు వర్తించే ప్రయోజనాలను తిరిగి 5% రేటుతో అమలు చేయాలని సూచించారు. ఇంకా, ఎస్ఈజెడ్ యూనిట్లు దేశీయ మార్కెట్ తయారీదారులకు సబ్‌కాంట్రాక్టింగ్ (ఉప-ఒప్పంద పనులు) చేయడానికి అనుమతించాలని, తద్వారా భారత మార్కెట్‌లో ఎస్ఈజెడ్‌ల సమగ్ర అనుసంధానం సులభతరం అవుతుందని దొరస్వామి వివరించారు. ఈ విజ్ఞప్తులను పరిశీలించిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వాణిజ్య, పరిశ్రమల శాఖ ఉన్నతాధికార్లు , బ్రాండిక్స్ ఇండియా జనరల్ మేనేజర్లు, అన్ని యూనిట్ల హెచ్.ఆర్ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# టి ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం





- ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవికుమార్

**కందుకూరు : ప్రజలకి చేరువ**

టి ప్రజలకి చేరువ. ఆర్. ఆర్. ప్రభుత్వ డిగ్రీ స్వయం ప్రతిపత్తి కళాశాల, కందుకూరు నందు స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం జయప్రదంగా నిర్వహించబడింది.ఎన్ఎస్ఎస్ మరియు మహిళా సాధికారత విభాగం వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వ్యక్తిగత పరిశుభ్రత మరియు సామాజిక పరిశుభ్రత అనే అంశంపై డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్ అందరిని ఆకట్టుకునేలా చేసి ఆలోచింపజేసింది. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్ సామాజిక శ్రేయస్సు దృష్ట్యా ,వ్యక్తిగత ఆరోగ్యం దృష్ట్యా ఏ విధంగా చూసినా సామాజిక శుభ్రత వ్యక్తిగత శుభ్రత మొదలైన విషయాల్లో వ్యక్తులు బాధ్యత కలిగి ఉండడం ఎంతో అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జరుగుమల్లి మండల పంచాయతీ సెక్రటరీ ప్రసాద్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత కోసం పాటించవలసిన జాగ్రత్తలు మరియు నిత్యజీవితంలో మనం వాడే అనేక ఉపయోగకర వస్తువుల్లో వాడుతున్న అనేక రసాయనాల వలన ఏ విధంగా అనారోగ్యం పాలవుతున్నాము-అను అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. హెల్త్ కో-ఆర్డినేటర్ శ్రీమతి ప్రభు కుమారి శానిటేషన్ పై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కన్వీనర్ డాక్టర్ పి రాజగోపాల్ బాబు, మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్ కె .సుజాత, ఎన్. ఎస్ .ఎస్. కోఆర్డినేటర్స్ డాక్టర్ కె.వి. పద్మావతి , కోటపాటి నరేష్ రాజా, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ .వి .శ్రీహరి , డాక్టర్ ఎన్ .తిరుపతి స్వామి పలువురు అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఐక్యూఏసి కన్వీనర్ డాక్టర్ పి రాజగోపాల్ బాబు, మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్ కె .సుజాత, ఎన్. ఎస్ .ఎస్. కోఆర్డినేటర్స్ డాక్టర్ కె.వి. పద్మావతి , కోటపాటి నరేష్ రాజా, అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎన్ .వి .శ్రీహరి , డాక్టర్ ఎన్ .తిరుపతి స్వామి పలువురు అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యాలు పదిలం

- టి ఆర్ ఆర్ ప్రభుత్వజూనియర్ కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి



**కందుకూరు : ప్రజలకి చేరువ**

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యాలు పరిరక్షించబడతాయని టీఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి తెలిపారు. శనివారం ఉదయం స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జనను నివారించాలని, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం పై సదా అవగాహన కలిగి ఉండాలని ఆయన విద్యార్థులకు తెలిపారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు పిచ్చి మొక్కలను తొలగించి,శుభ్రంచేశారు. ఉప్పుచెరువు సచివాలయ బాధ్యులు కూడా విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అవిటితనం అడ్డంకి కాదు.

**అవిటి వాడు...అయినా అదరగొట్టాడు!!**

**ముంచంగి పుట్టు ప్రజలకు చేరువ ప్రతినిధి**



మన లక్ష్యం భవిష్యత్తును తీర్చిదిద్దుతుంది అన్నదే జగమెరిగిన సత్యం, అదే బాటలో నడిచిన ఓ చిన్నారి కృషి పట్టుదలతో సాధించేందుకు అవిటితనం అడ్డురాదు అని నిరూపించారు. పుట్టుకతోనే మరుగుజ్జు.అయినా ఎక్కడా వెరవలేదు.నామోచి పడలేదు.సహచర పిల్లల్లాగే తాను కూడా యాక్టివిటీస్ లో చురుకుగా పాలు పంచుకుంటూ సందడి చేసాడు.అల్లూరి సీతారామరాజు ( పాడేరు)జిల్లా ముంచంగిపుట్టు మండలం సెల్లుంపుట్టు కు చెందిన శ్రీధర్ అయిదో తరగతి చదువుతున్నాడు.శుక్రవారం జరిగిన బాలల దినోత్సవం లో తాను కూడా పాల్గొన్నాడు.నెహ్రూ గురించి తనకు తెలిసిన విషయాలను కాసేపు ప్రసంగించి అందరితో పంచుకున్నాడు.సభలో నలుగురిలాగే కలియ తిరిగాడు.తోటి పిల్లలు తో గెంతులేస్తూ ఆడుకున్నాడు.

# మాల్యాద్రి లక్ష్మీ నరసింహా స్వామి ఆదాయం రూ14,39,921రూ

**వలేటివారిపాలెం : ప్రజలకి చేరువ**

వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీ లో కొలువుదీరి ఉన్న మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిదేవస్థానంను దర్శించుకొనుటకు రాష్ట్రం నలుమూలలనుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి మొక్కలు తీర్చుకొన్నారు.ఈ శనివారం భక్తులద్వారావివిధ రూపాలలో దేవస్థానం నకు వచ్చిన ఆదాయం 14,39,921రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉపకమిషనర్, ఆలయకార్యనిర్వాహనాదికారిఎస్.చంద్ర శేఖర్ తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ 10,850రూ,కుంకుమార్చన ద్వారా రూ14,880లు , తలనీలాలద్వారా రూ35,725 లు,వాహన పూజలద్వారా రూ.3,560లు , ప్రత్యేక దర్శనం ద్వారా రూ.3,97,400లు , స్థల పురాణం ద్వారా రూ.540లు,రూముఅద్దెలు ద్వారా రూ.32,490లు , కవర్లు ద్వారా





రూ.9,800లు, లడ్డూ ప్రసాదం ద్వారా రూ2,12,695లు,అన్న ప్రసాదముద్వారా రూ 7,13,465రూపాయలు, ఇతర విరాళాలు2,516రూ, వివాహముల ద్వారా 6,000రూపాయలు మొత్తం 14,39,921రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉపకమీషనర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్. చంద్రశేఖర్ తెలిపారు.

## ప్రశంసా పత్రం అందజేసిన కలెక్టర్ పి రాజాబాబు, ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

- వెలిగండ్ల ఎస్సై కృష్ణ పావని అభినందించిన కలెక్టర్ ఎస్పీ



వెలిగండ్ల : ప్రజలకి చేరువ

మెంతా తుఫాన్ ప్రభావం దృష్ట్యా కనిగిరి నియోజకవర్గం వెలిగండ్ల మండలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తుఫాను వివరాలను, తుఫాన్ పరిస్థితుల ప్రభావాన్ని మండల ప్రజలకు వివరిస్తూ ఆస్తి నష్టం ప్రాణ నష్టం లేకుండా కృషిచేసిన వెలిగండ్ల సబ్ ఇన్స్పెక్టర్ జి కృష్ణ పావనిని ప్రకాశం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు లు సన్మానించి అభినందించి ప్రశంస పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన పోలీస్ సిబ్బంది, మండల ప్రజల సహకారంతోనే మండలంలో ఎటువంటి ప్రాణ ఆస్తి నష్టం లేకుండా చేయగలిగామని ఆమె అన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా ఎస్పీ, కనిగిరి డిఎస్పి, పామూరు సిఐ ల సూచనలతో చిన్న ఘటన కూడా జరగకుండా నివారించగలిగామని అన్నారు. విధి నిర్వహణలో తనకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆమె అన్నారు

## కనిగిరిలో పోలీసులు విస్తృత తనిఖీ







కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు కనిగిరిలో పోలీసులు శనివారం విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. కనిగిరి పట్టణంలోని ఆర్టీసీ డిపో, కందుకూర్ రోడ్డు, పామూరు బస్టాండ్ సెంటర్లో పోలీస్ జాగిలాలతో తనిఖీలు చేపట్టారు. అనుమానిత వ్యక్తుల ఐడీలను పరిశీలించారు. వేలిముద్రలను సేకరించారు. కనిగిరి సీఐ ఖాజావలి, ఎస్సై శ్రీరామ్, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## మహాపుష్పయాగం కు ఎమ్మెల్యే నరసింహారెడ్డి కి ఆహ్వానం



కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి

మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి మహాపూష్పయాగం కు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి నీ నారాయణస్వామి దేవస్థానం ఈవో గిరిరాజు ఆహ్వాన పత్రాన్ని అందించి ఆహ్వానించారు. శనివారం కనిగిరి శాసనసభ్యులు ముక్కు నరసింహారెడ్డి ని మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ కలిసి తేది. 16.11.2025 ఆదివారం రాత్రి 7.00 గం.లకు మిట్టపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానములో శ్రీ నారాయణ స్వామి వారికి, శ్రీ శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి స్వామి వార్లకు నిర్వహించు మహపుషయాగం కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని ఆహ్వానించారు.

# నన్ను కుమారునిగా భావించి బాధ్యతను మరింత పెంచారు







- ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి

కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి

కంటి ఆపరేషన్ చేయించుకున్న పేద కుటుంబాలు పెద్ద కొడుకుగా నన్ను అనుకోవడం నాకు గొప్ప అదృష్టం ఈ ప్రేమ, ఈ నమ్మకం నా బాధ్యతను మరింతగా పెంచుతుందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చెప్పారు. శనివారం స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం కళ్లద్దాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి శిబిరానికి సందర్శించి వారిని అప్యాయంగా పలకరించారు. వైద్య పరీక్షలు పూర్తి చేసుకున్న వారికి స్వయంగా కంటి అద్దాలు అందజేశారు. ప్రజల ఆరోగ్యం, ముఖ్యంగా నేత్ర ఆరోగ్యం పట్ల సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తానని చెప్పారు. ఈ శిబిరానికి మొత్తం 168 మంది హాజరై నేత్ర పరీక్షలు చేయించుకున్నారు. శంకర కంటి ఆసుపత్రికి చెందిన వైద్య నిపుణులు డా:సుప్రియ నేతృత్వంలో పారా మెడికల్ సిబ్బంది సేవలు అందించారు. గతంలో కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికీ ఈ శిబిరంలో ఉచిత కంటి అద్దాలు మరియు చుక్కల మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా, ఈ శిబిరం ద్వారా 32 మంది రోగులు కంటి ఆపరేషన్‌కు ఎంపిక అయ్యారు. వీరిని ఎమ్మెల్యే ఉగ్ర ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంలో 16.11.2025 మధ్యాహ్నం 12 గంటలకు అమరావతి గ్రౌండ్స్ నుండి పెద కాకాని శంకర కంటి ఆసుపత్రికి తరలించనున్నారు. కార్యక్రమంలో తెలుగు మహిళలు, శంకర కంటి ఆసుపత్రి పారా మెడికల్ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# “స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర”నవంబర్ 2025 నెల థీమ్:





- ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా పోలీసుల శ్రమదానం.

అనకాపల్లి ప్రజలకు చేరువ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నవంబర్ నెల స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం కోసం ప్రకటించిన అధికారిక థీమ్ “ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ” ను పురస్కరించుకొని అనకాపల్లి జిల్లా పోలీసులు ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయం పరిధిలో ఈ కార్యక్రమాన్ని స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ లక్ష్మి నాయకత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కార్యాలయం ప్రాంగణంలో పేరుకుపోయిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, పాత ఫైళ్ళ అవశేషాలు, పాడైపోయిన పరికరాలను శుభ్రపరిచారు. వాటి వల్ల కలిగే అనారోగ్య పరిస్థితులు, కార్యాలయ పనితీరుపై ప్రభావం తగ్గించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఆఫీస్ గదులు, రికార్డు గదులు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, స్టోర్ రూం వంటి ప్రాంతాల్లో దాగి ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తొలగించి కార్యాలయాన్ని పూర్తిగా శుభ్రపరిచారు. చెత్త నిర్వహణ కోసం ప్రత్యేక డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయగా, భవిష్యత్తులో ఈ సమస్యలు రాకుండా వేస్ట్ మేనేజ్‌మెంట్ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ లక్ష్మి మాట్లాడుతూ,“ప్రతి కార్యాలయంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణ చాలా ముఖ్యమైనది. ఇవి అనారోగ్యానికి దారితీసే అవకాశం ఉన్నందున, పోలీస్ శాఖ పరిశుభ్రత విషయంలో ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. ప్రమాదకర వ్యర్థాలను తొలగించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, మొక్కలు నాటడం వంటి చర్యలు కూడా చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ టి.లక్ష్మి తో పాటు ఎస్సైలు వెంకన్న, విశ్వనాథం, ఇతర అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

కనిగిరి : ప్రజలకు చేరువ





ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు,లివైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రకాశం జిల్లా వైయస్ఆర్ సీపీ అధ్యక్షులు శ్రీ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి మరియు కనిగిరి నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇంచార్జి డా దద్దాల నారాయణ యాదవ్ పిలుపు మేరకు,కనిగిరి మండల వైయస్ఆర్ సిపి అధ్యక్షులు మడతల కస్తూరి రెడ్డి ఆధ్వర్యంలో లి”మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకువ్యతిరేకంగా”లికోటి సంతకాల సేకరణ” నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జెడ్పిటిసి రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య రంగాలు తీవ్రంగా దెబ్బతిస్తుందని ప్రభుత్వ వైద్యం గాని ప్రైవేటీపరం చేసి వ్యాపార భయం చేస్తుందని తీవ్రంగా ధ్వజమెత్తారు మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సిపి నాయకులు ఆధ్వర్యంలో కోటి ఎంత కాలం కోటి సంతకాలను సేకరిస్తూ మెడికల్ కాలేజీ ప్రైవేటీపరం చేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన అన్నారు ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పరితత లేకుండా చేస్తుందని మెడికల్ కాలేజీ ప్రైవేటీపరం చేస్తూ బీమా లకు వైద్య విద్యను కట్టబట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో లిసర్పంచ్ దమ్ము వెంకటయ్య, మాజీ ఎంపిటిసి వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, సర్పంచ్ ముద్దా బాబు, ఎరువ రవీందర్ రెడ్డి, వీరారెడ్డి కొండారెడ్డి, వీరారెడ్డి సుబ్బారెడ్డి, వీరారెడ్డి రామిరెడ్డి, పెదకాసిం, పగడాల జగన్, ఆంధ్రియ, నాగయ్య, అబ్రహం, కే బాబు, పారల గురయ్యా, గొట్టం శ్రీరాములు, ఆర్ వెంకటేశ్వర్లు, %తీ% గురవయ్య, %ఎ% కోటయ్య, బాబు నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలి : ఎంఈఓ నారాయణ రెడ్డి

కనిగిరి : ప్రజలకు చేరువ

కనిగిరి శాఖా గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా రెండవ రోజు పుస్తక ప్రదర్శన నిర్వహించబడినది గ్రంథపాలకుడు షేక్ అహ్మద్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా కనిగిరి మండల ఎంఈఓ నారాయణ రెడ్డి రిబ్బన్ కటింగ్ తో ప్రారంభించారు ఎంఈఓ నారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులలో పఠనా శక్తి పెంపొందించుకోవాలని అందుకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కొన్ని వేల పుస్తకాలను కనిగిరి గ్రంథాలయంలో చదువుటకు సిద్ధంగా ఉన్నాయని వాటిని ఉపయోగ పెట్టుకోవలసిన నైతిక బాధ్యత అందరిపైన ఉందని గ్రంథాలయాలను వినియోగించుకొని మీ యొక్క మేధా శక్తి పెంచుకోవాలని అన్నారు. కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగ అధ్యక్షుడు షేక్ దయాజ్ భాష మాట్లాడుతూ గ్రంథాలయంలో ఉన్నటువంటి పుస్తకాలను విద్యార్థిని విద్యార్థులు తప్పనిసరిగా చదువుకోవాలని చదవాలిరా ఎన్ని ఆటంకాలు వచ్చినా చదువు లేకపోతే ఈ భవిత పెద్ద సున్నా అంటూ ఒక మంచి గేయాన్ని పాడి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆదిత్య స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.



# శిల్పారామంలో బాలల దినోత్సవం

మాదాపూర్ నవంబర్ 14 సూర్య న్యూస్ :- మాదాపూర్ లోని శిల్పారామంలో బాలల దినోత్సవం సందర్భంగా బాల కళాకారుతాలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగాయి. నల్లమోలు శ్రీలత శశిహోయ్ బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన లో సకల దేవతశ్లోకాలు, అలరిపు, పుష్పాంజలి, అంశాలను అధిత్రి, సంహిత, శ్రీనిక, అనన్య, రితిక మొదలైన వారు ప్రదర్శించారు. అర్చన మిశ్ర శిష్య బృందం చే కథక్ నృత్య ప్రదర్శనలో గురు వందన, గణేష్ వందన, తీన్తాల్ అంశాలను దృశ్య, నిత్య, ట్విషా, డివిష మొదలైన వారు ప్రదర్శించారు. సాహితి అజ్జరపు శశిహ్య బృందం భరతనాట్య ప్రదర్శనలో మూషిక వాహన, బ్రహ్మమొక్కటే, లాలీ శ్రీ క్రిష్ణయ్యా, మంగళం అంశాలను హంవీక, భవజ్ఞ, నిహారిక, తాన్విహ, చరిత, వర్ణిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.







## అలా అంటే కుదరదు కదా!

"నా సినీ ప్రయాణంలో ప్రేమకథలు చాలానే ఉన్నాయి. కానీ ఓ నటిగా నాకు 'తెలుసు కదా' ఇచ్చిన అనుభవం వేరు'' అన్నారు కథానాయిక రాశీ ఖన్నా. యువ కథానాయకుడు సిద్ధు జొన్నలగడ్డతో కలిసి ఆమె నటించిన చిత్రమే 'తెలుసు కదా'. శ్రీనిధి శెట్టి మరో కథానాయిక. నీరజ కోన దర్శకులుగా పరిచయం అవుతున్నారు. టీ.జీ.విశ్వప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం ఈనెల 17న ప్రేక్షకుల ముందుకొస్తున్న సందర్భంగా రాశీఖన్నా శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో మాట్లాడుతూ... 'నేను ఇప్పటివరకూ తెరపై చూడని ఓ సరికొత్త కథాంశంతో రూపొందిన సినిమానే... 'తెలుసు కదా'. ముక్కోణపు ప్రేమకథే. అయినా ఇందులో ఒక విభిన్నమైన అంశం ఉంది. అదేమిటో తెరపైనే చూసి ఆస్వాదించాలి. నీరజ ఈ కథ చెప్పినప్పుడే నేను చాలా ఆశ్చర్యపోయా. పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో నాకు ఇది రెండో చిత్రం. సినిమాకి ఏది కావాలో అది పక్కాగా సమకూర్చే నిర్మాత టీ.జీ.విశ్వప్రసాద్. చిత్ర పరిశ్రమలో ఏదైనా సరే, దానంతట అదే జరగాల్సిందే. మనం ప్రణాళిక వేసుకున్నంత మాత్రాన అలాగే జరుగుతుందని లేదు. నా దగ్గరికి వచ్చిన కథల్లో ఏది బాగుందనిపిస్తే, వాటిని ఎంపిక చేసుకుని ప్రయాణం చేస్తుంటా. నాకు పురాణాల నేపథ్యంలో కథలంటే ఇష్టం, హారర్ నేపథ్యమున్న కథల్లో నటించడం అన్నా, చూడటం అన్నా ఎంతో ఇష్టం. అలాగని అలాంటి కథల్లోనే నేను నటిస్తానని కూర్చుంటే కుదరదు కదా. ఎప్పుడు ఏ పరిశ్రమలో సినిమాలు చేస్తానన్నది కూడా నా చేతుల్లో ఉండదు. తెలుగులో పవన్‌కల్యాణ్ సినిమా 'ఉస్తాద్ భగత్‌సింగ్' కోసం దర్శకుడు హరీష్‌శంకర్ ఫోన్ చేయగానే మరో మాట లేకుండా సినిమాకి అంగీకారం చెప్పా. ఆ తర్వాతే కథ విన్నా. పవన్‌కల్యాణ్‌తో కలిసి నటించడం గొప్ప అనుభవం.

# వాళ్లందరి కోసం 'కె - ర్యాంప్' చేశా!



కిరణ్ అబ్బవరం : "కొత్త రకమైన స్క్రిప్ట్ కోసమే 'క' సినిమా చేశా. 'కె - ర్యాంప్' మాత్రం నన్ను అభిమానించే ప్రతి ఒక్కరి కోసం చేసిన సినిమా. నా పాత్ర నేటి తరానికి చాలా దగ్గరగా ఉంటుంది" అన్నారు కిరణ్ అబ్బవరం. ఆయన కథానాయకుడిగా... జైన్స్ నాని దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమే 'కె - ర్యాంప్'. రాజేశ్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. దీపావళి సందర్భంగా ఈ నెల 18న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది. శనివారం హైదరాబాద్‌లో ట్రైలర్ ఆవిష్కరణ వేడుక జరిగింది. ఈ సందర్భంగా కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ "ఆవేశంలో యువతరం ఎలా మాట్లాడుతుందో, అలాగే ఇందులో మాట్లాడుతుంటా. ఆ సంభాషణలతో ఎవ్వరికీ ఇబ్బంది ఉండదు. థియేటర్లలో గట్టిగా నవ్వుకుంటారు. కుటుంబం మొత్తానికీ వినోదాన్ని పంచుతుంది. మా సినిమాలతోపాటు, ఈసారి దీపావళికి విడుదలవుతున్న మిగతా చిత్రాలూ విజయం సాధించాలని కోరుకుంటున్నా" అన్నారు. ఈ కార్యక్రమంలో నరేశ్ వీకే, రాజేశ్ దండా, దర్శకుడు జైన్స్ నాని, రచయిత రవి, ఛాయాగ్రాహకుడు సతీశ్ రెడ్డితోపాటు ఇతర చిత్రబృందం పాల్గొంది.

# 'ఇండస్ట్రీలోనే డిజాస్టర్ మూవీ..' అంతటి రాజమౌళి నిరాశపడిన వేళ..



ఎస్.ఎస్.రాజమౌళి కేవలం పేరు మాత్రమే కాదు.. ఇదొక బ్రాండ్. ఆయన మేకింగ్, టేకింగ్‌తో భారతీయ సినిమా, ముఖ్యంగా తెలుగు సినిమాను ప్రపంచవ్యాప్తం చేశారు. ఇన్నేళ్ల సుదీర్ఘ సినీ కెరీర్‌లో ఆయన అపజయం అంటూ చూడలేదు. కానీ, తాను తీసిన ఓ సినిమా విడుదల సందర్భంగా వచ్చిన టాక్ విని నిరాశకు గురయ్యారట. అవును.. మీరు చదివింది నిజమే. ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని జక్కన్నే స్వయంగా పంచుకున్నారు."బాహుబలి: ది బిగినింగ్' విడుదలైన రోజున వచ్చిన టాక్ విని చాలా నిరాశకు గురయ్యా. అది తొలి పాన్ ఇండియా ఫిల్మ్. తెలుగుతో సహా దక్షిణాది భాషలతో పాటు, ఉత్తరాదిలోనూ విడుదల చేశాం. అమెరికా, యూఏఈ సహా ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో తీసుకొచ్చాం. ఈ మూవీకి సంబంధించి మాకు ప్రధాన ఆదాయ వనరు తెలుగు రాష్ట్రాలే. ఇక్కడినుంచే ఎక్కువ కలెక్షన్లు వస్తాయని అనుకున్నాం. అమెరికా సహా ఇతర దేశాల్లో మూవీ బాగుందని టాక్ వినిపించింది. కానీ, తెలుగులో షో పడగానే నెగెటివ్ టాక్ బయటకు వచ్చింది. ఫిల్మ్ ఇండస్ట్రీలోనే అతిపెద్ద ఫ్లాప్ మూవీ అని ప్రచారం జరిగింది. ఆ సమయంలో నేను చాలా బాధపడ్డా. ఎందుకంటే నన్ను నమ్మి నా నిర్మాతలు ప్రసాద్ దేవినేని, శోభు యార్లగడ్డ నాతో మూడేళ్ల పాటు ప్రయాణం చేయడమే కాదు, 'బాహుబలి'పై ఎంతో ఖర్చు చేశారు. వారిని ఎలా బయటకు తీసుకురావాలో నాకు అర్థం కాలేదు. ఆ తర్వాత నెమ్మదిగా పాజిటివ్ టాక్ మొదలై, 'బాహుబలి2'పై అంచనాలను పెంచింది" అని రాజమౌళి చెప్పుకొచ్చారు. తాను నిత్య విద్యార్థినని ఎప్పుడూ ఏదోఒకటి నేర్చుకుంటూనే ఉంటానని ఆ సందర్భంగా పంచుకున్నారు. హాలీవుడ్ మేకర్స్ ప్రణాళిక, నిర్వహణ, పని ప్రదేశం, పని సమయం ఇవన్నీ తనకెంతో ఇష్టమని తెలిపారు. తన జీవితంలో ముగ్గురు వ్యక్తులు ఎప్పుడూ స్ఫూర్తి నింపుతారని అన్నారు. 'కష్టపడి పని చేస్తూ, నియమబద్ధ జీవితం గడిపే విషయంలో రామోజీరావుగారు నాకు స్ఫూర్తి. అలాగే, ఎన్ని అవాంతరాలు, ఆకర్షణలు ఉన్నా నిజాయతీ మార్గంలో నడిచే డాక్టర్ జయప్రకాశ్ నారాయణగారు, ఆ తర్వాత అమూల్ ఫౌండర్ డాక్టర్ కురియన్‌లు నాకు స్ఫూర్తి" అని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం మహేశ్‌బాబు కథానాయకుడిగా రాజమౌళి ఓ యాక్షన్ అడ్వెంచర్ మూవీ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ చిత్రీకరణ దశలో ఉంది. మరోవైపు 'బాహుబలి' చిత్రాలను కలిపి 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో అక్టోబరు 31న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.



## పుష్ప 2 క్రేజ్.. రూ.175 కోట్ల రెమ్యునరేషన్‌తో ఇండియా టాప్ స్టార్‌గా అల్లు అర్జున్!

ఇండియన్ బాక్సాఫీస్‌ను కుదిపేసిన పుష్ప 2 ఓపెనింగ్స్ నుంచే రికార్డుల వర్షం కురిపించింది. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ మొదటి రోజే రూ.290 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి సెన్సేషన్ క్రియేట్ చేసింది. పుష్ప 2 మొత్తం వసూళ్లు రూ.1800 కోట్లు దాటి, ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక అత్యంత పెద్ద హిట్‌గా నిలిచింది. ఈ ఘన విజయంతో అల్లు అర్జున్ రేంజ్ అంతర్జాతీయ స్థాయికి ఎదిగింది. "పుష్ప అంటే నేషనల్ అనుకుంటివా? ఇంటర్నేషనల్!" అన్న డైలాగ్ నిజంగా అల్లు అర్జున్ కెరీర్‌కు కూడా సరిపోతుంది.. ఇప్పుడిప్పుడే గ్లోబల్ ఫాలోయింగ్ కూడా సంపాదించుకుంటున్న ఐకాన్ స్టార్‌కి మేకర్స్ నుంచి భారీ డిమాండ్ ఉంది. ఆయనతో సినిమాలు చేసేందుకు పోటీపడుతున్నారు. అయితే ఇప్పటికే పుష్ప 2 విజయంతో టాప్ లెవల్‌కి ఎక్కిన బన్నీ, తాజాగా రికార్డ్ రెమ్యునరేషన్‌తో వార్తల్లోకి ఎంటర్ అయ్యాడు. బాలీవుడ్ మీడియాలో వచ్చిన వార్తల ప్రకారం, అల్లు అర్జున్ తమిళ డైరెక్టర్ అట్లీతో చేస్తున్న భారీ బడ్జెట్ సినిమాకి అక్షరాలా రూ.175 కోట్లు రెమ్యునరేషన్‌గా తీసుకుంటున్నాడు. ఇది ఇప్పటివరకు ఇండియన్ హీరోకి లభించిన అత్యధిక పారితోషికం. ఈ రికార్డ్ గతంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ పేరుపైన ఉండగా, ఆయనకు కొన్ని సినిమాలకు రూ.150 కోట్లు రెమ్యునరేషన్‌గా ఇచ్చారు. ఇప్పుడు ఆ మార్క్‌ను బ్రేక్ చేసి, అల్లు అర్జున్ టాప్ స్పాట్‌ను ఆక్రమించాడు. ఈ వార్త తెలిసిన బన్నీ అభిమానులు ఉత్సాహంలో మునిగి తేలుతున్నారు. "ఇది కేవలం ఆరంభం మాత్రమే, రాబోయే సినిమాతో బన్నీ హాలీవుడ్ రేంజ్‌కి వెళ్తాడు" అంటూ కామెంట్లు చేస్తున్నారు. అట్లీ డైరెక్షన్‌లో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఒక సౌత్ హీరో, తానెంత టాలెంటెడ్ అనే విషయాన్ని పుష్ప 2తో దేశవ్యాప్తంగా నిరూపించుకున్నాడు.